www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 7 జనవరి 2024
5
అన్నమయ్య



యుటిఎఫ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-పీలేరు

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని యుటిఎఫ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించినట్లు జిల్లా నాయకులు జి.రాధాకృష్ణ, ఎస్.శివారెడ్డి, అక్రమ్‌బాష తెలిపారు. యుటిఎఫ్ నాయకులు ఆర్.సుధాకర్ నిర్వహిస్తున్న ఐదు రోజుల క్రికెట్ టోర్నమెంటును శనివారం పీలేరు మండలంలోని దొడ్డిపల్లి పంచాయతీ, శివరామపురం, మొరవపల్లిలో యుటిఎఫ్ జిల్లా నాయ కులు టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో విజేతలకు మొదటి బహుమతిగా రూ.15,116, రెండవ బహుమతిగా రూ.7,116 నగదు బహుమతిని ప్రకటించారు. గ్రామీణ ప్రజలు ఉత్సాహంగా, ఐకమత్యంతో పండుగ చేసుకావాలని వారు కోరారు. కార్యక్రమంలో బి.శిద్ధప్ప, సుధాకర, కృష్ణమూర్తి, రెడ్డెప్ప, సురేంద్ర, వివిధ గ్రామాల నుంచి వచ్చిన జట్లు పాల్గొన్నాయి.



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న యుటిఎఫ్ నాయకులు



పల్లెల్లో పడకేసిన పారిశుద్ధ్యం

- పేరుకు పోయిన చెత్తాచెదారం
- కాలువల్లేక వీధుల్లోనే మురుగు నీరు
- ప్రజల్లో అంటు వ్యాధుల భయం
- 10 నెలలుగా గ్రీన్ అంబాసిడర్లకు అందని జీతాలు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

గ్రామీణ ప్రాంతాలలో సరియైన నిర్వహణ లేక పారిశుధ్యం పడకేసింది. ఎటు చూసినా చెత్తా చెదారంతో పల్లెలు కంపుకొడుతున్నాయి. చెత్త సేకరణ వాహనాలు సక్రమంగా రాకపోవడంతో రోజురోజుకు పల్లెల్లో చెత్త పేరుకుపోతోంది. స్వచ్ఛభారత్ కార్యక్రమం కింద కేంద్ర ప్రభుత్వం చెత్త సేకరణ వాహనాలుతో పాటు గ్రీన్ అంబాసిడర్లను నియమించి పల్లెల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నప్పటికీ పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అమలులో మాత్రం విఫలమయ్యారని పల్లెల్లో పేరుకుపోయిన చెత్త చెదారం చూస్తేనే తెలుస్తుంది. గ్రీన్ అంబాసిడర్లకు, చెత్త తరలించే వాహన చోదకులకు వేతనాలు సక్రమంగా ఇవ్వకపోవడంతో వారు విధులలోకి రాకపోవడం వలన ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయింది. పట్టణ సమీపంలోని ఊటుకూరు గ్రామ పంచాయతీలో సుమారు రెండు నెలలుగా పారిశుధ్య కార్మికులు విధులలోకి రాకపోవడం చేత ఊటుకూరు, వెంకటరాజంపేట, కొండ్లోపల్లె, భువనగిరిపల్లె, డి.బి.ఎన్.పల్లె, గాలివారిపల్లె, సున్నపురాళ్ళపల్లె, గిరిజన కాలనీ గ్రామాలలో ఎక్కడి చెత్త అక్కడే ఉండిపోయి దుర్వాసన వెదజల్లుతోందని ఆయా గ్రామాల ప్రజలు విలపిస్తున్నారు. గ్రీన్ అంబాసిడర్లు, వాహన చోదకులకు గత పది మాసాలుగా వేతనాలు చెల్లించకపోవడంతో వారు విధులలోకి రాకపోవడం చేత ఈ దుస్థితి నెలకొన్నదని పల్లె ప్రజలు చెబుతున్నారు.

వీధుల్లోకొస్తున్న మురుగునీరు

ఊటుకూరు గ్రామ పంచాయతీ పరిధిలోని అనేక గ్రామాలలో మురుగు నీరు వెళ్లేందుకు ఎటువంటి డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో గృహాలలో నిత్యావసరాల కోసం వినియోగిస్తున్న మురుగు నీరంతా రోడ్లలోకి చేరి నిల్వ ఉండటం వలన ఈగలు, దోమలు చేరి పల్లె ప్రజల అనారోగ్యానికి కారణమౌతోంది. గృహాల నుంచి విడుదలైన నీరు ఎక్కడ పల్లంగా ఉంటే అక్కడ నిలవ ఉండడంతో తమ ఇంటిముందు నీరు చేరిందంటూ మహిళల మధ్య గొడవలు చోటు చేసుకుంటున్నాయి. ఈ సమస్య శాశ్వతంగా పరిష్కరించేందుకు గ్రామాలలో మురుగు కాలువలు ఏర్పాటు చేయాలని, చెత్త వేసేందుకు ఒక పాయింట్ ఏర్పాటు చేసి త్వరితగతిన గ్రీన్ అంబాసిడర్లను తిరిగి విధులలోకి తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చెత్తను తొలగించాలి



సుమారు రెండు నెలలుగా పారిశుధ్య కార్మికులు రాకపోవడం వలన గ్రామంలో ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోయింది. మురుగు కాలువలు లేక రోడ్ల మీదే మురుగు నీరు చేరి అసౌకర్యంగా ఉంటోంది. అధికారులు స్పందించి చెత్త, మురుగు సమస్యలను పరిష్కరించాలి.

- కోడూరు నాగరాజ, ఊటుకూరు.

వేతనాలిస్తే విధులలోకొస్తాం



వేతనాలు సక్రమంగా ఇస్తే విధుల్లోకి వస్తాం. వేతనాల్లోనూ తేడాలున్నాయి. 10 నెలలగా వేతనాలు ఇవ్వడం లేదు. పంచాయతీ కార్యదర్శిని పెండింగ్ వేతనాలు అడిగి విసిగిపోయాం. వేతనాలు అందక కుటుంబాన్ని పోషించుకోవడం కష్టంగా మారింది. కూలి పనులు చేసుకుంటున్నాం. ప్రతి నెలా సక్రమంగా వేతనాలు చెల్లిస్తే తిరిగి తాము విధులలోకి వస్తాం.

- నాగేశ్వరరావు, చెత్త సేకరణ వాహన డ్రైవర్, రాజంపేట.

వేతన బకాయిలు చెల్లిస్తా

కార్మికులకు ఏడు మాసాల వేతనాలు మాత్రమే బకాయిలు ఉన్నాయి. 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి గ్రీన్ అంబాసిడర్లకు పూర్తి వేతనాలు చెల్లిస్తామం. పారిశుధ్య సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు.

- ఫణి రాజకుమారి, ఎంపిడిఒ, రాజంపేట.



ఊటుకూరులో పాఠశాల వద్ద పేరుకుపోయిన చెత్త

ఎస్మాకు భయపడేదేలే..

- 24 గంటల రిలే నిరాహార దీక్షల్లో అంగన్వాడీలు
- ఎస్మా జిఒ ప్రతులు దహనం
- పచ్చిగడ్డి తింటూ నిరసన
- 26వ రోజూ కొనసాగిన సమ్మె
- పార్టీలు, ప్రజల నుంచి పెరుగుతున్న మద్దతు

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ అన్నమయ్య జిల్లాలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి 26వ రోజుకు చేరుకుంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐసిడిఎస్, తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల ఎదుట అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగిస్తూనే కలెక్టరేట్ ఎదుట 24 గంటల రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. ఎస్మా ప్రయోగ జిఒ ప్రతులను దహనం చేస్తూ, పచ్చిగడ్డి తింటూ తమ నిరసనను తెలియజేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంగన్వాడీలు మాత్రం సమస్యలు పరిష్కారమయ్యే వరకూ సమ్మె విరమించేది లేదంటూ నినాదాలు చేశారు. అంగన్వాడీల సమ్మెకు పార్టీలు, ప్రజలు, ప్రజా సంఘాల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తోంది.



రాయచోటి : ఎస్మా జిఒ ప్రతులు దహనం చేస్తున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

సమస్యలు పరిష్కరించేంత వరకూ ఎస్మా ప్రయోగించినా గట్టి పోరాటాలతో ఎదుర్కొని సమ్మెను కొనసాగిస్తూ ఉధృతం చేస్తామని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు పేర్కొన్నారు. కలెక్టరేట్ ఎదుట డి.భాగ్యలక్ష్మి అధ్యక్షతన అంగన్వాడీలు చేపట్టిన 24 గంటల రిలేనిరాహార దీక్షలను ఆయన ప్రారంభించారు. 15 మందితో పాటు ఆయన నిరాహారదీక్ష లో కూర్చున్నారు. వారం దరూ 6వ తేదీ ఉదయం 10 గంటల నుండి 11వ తేదీ ఉదయం 10 గంటల వరకూ దీక్షల్లో ఉంటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేతనాల పెంపు, గ్రాట్యూటీ అమలు తదితర విషయాల్లో ప్రభుత్వం నోరు మెదపలేదన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు మాట్లాడుతూ సమ్మెకు లబ్దిదారుల నుంచి అపూర్వ మద్దతు లభిస్తుందని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలను తెరవాలని ప్రభుత్వం నాలుగు శాఖలతో తలకిందులుగా తపస్సు చేసిందన్నారు. వేతనాలు పెంకపోతే ఇతర డిమాండ్లు పరిష్కరించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీలక్ష్మి, కోశాధికారి పి.బంగారుపాప, ఉపాధ్యక్షులు పి.ఖాజాబీ, లీడర్లు విజయ, అరుణ, పావని, సుమలత, పద్మజ, లక్ష్మీదేవి, విజయమ్మ, రామంజులమ్మ, ప్రవీణ, సబీనా, రమీజా, ఇందిరమ్మ, పద్మజ, శంకరమ్మ, మంజుల, భూదేవి, సురేఖ రాయచోటి ప్రాజెక్టులోని వర్కర్లులు హెల్పర్లు పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** పచ్చిగడ్డి తింటూ, నలుపు వస్త్రాలు ధరించి అంగన్వాడీలు నిరసనలను తెలియజేశారు. **రైల్వేకోడూరు :** అంగన్వాడీలు ఐసిడిఎస్ కార్యాలయం సమీపంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసనను తెలియజేశారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్, జిల్లా అధ్యక్షులు శ్రీలక్ష్మీ, ప్రాజెక్టు, గౌరవ అధ్యక్షులు వనజ కుమారి, అధ్యక్షులు, శ్రీరమాదేవి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాధా కుమారి, మండల కార్యదర్శి జి.పద్మావతి, వెన్నెల, దుర్గ, శిరీష, లీలావతి, జయకుమారి, సుజాత, మునీంద్ర, ఈశ్వరమ్మ, కుమారి, నాగరాణి, వాణి, స్వర్ణలత, గీత, సురేఖ, కళ, రెడ్డమ్మ, రోజా, చెంచులక్ష్మి, బేబీ, సునీత, నాయకులు సరోజ నిర్మల నాగమణి పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** ఎస్మా ప్రయోగిస్తామని ప్రభుత్వ బెదిరింపులకు అంగన్వాడీలు భయపడేది లేదని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధ్యక్షులు సుకుమారి అన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు కార్యదర్శి ఓబులమ్మ, రామాపురం, గాలివీడు, లక్కిరెడ్డిపల్లి మండలాల అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. **మదనపల్లి :** రాష్ట్రంలో అంగన్వాడీ సిబ్బందిపై ప్రభుత్వ నిరంకుశ విధానాలను మానుకోవాలని రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్‌రాజు, టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్‌జే వెంకటేష్ అన్నారు. అంగన్‌వాడీల సమ్మెకు వారు సంపూర్ణ మద్దతుతెలిపారు. సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు మధ్యాహ్న భోజనం ఏర్పటు చేశారు. కార్యక్రమంలో టిడిపి ప్రధాన కార్యదర్శి యాలగిరి దొరస్వామి నాయుడు, బిసి సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్, మాజీ సర్పంచ్ బద్దెల రాజన్న, ముస్లిం మైనారిటీ నాయకులు అన్వర్ బాషా పాల్గొన్నారు.

ఎస్మా ప్రయోగాన్ని ఖండిస్తున్నాం : సిపిఎం

రాయచోటి : అంగన్వాడీల సమ్మెపై ఎస్మాను ప్రయోగిస్తూ ప్రభుత్వం జిఒ నెం-2 జారీ చేయడాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు ఖండించారు. విలేకరులతో మాట్లాడుతూ అంగన్వాడీలపై ప్రభుత్వం విడుదల చేసిన ఎస్మా జిఒను తక్షణమే ఉపసంహరించి, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు ప్రతిపక్ష నేతగా జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని 26 రోజులుగా శాంతియుతంగా జరుగుతున్న అంగన్వాడీలను ఎస్మా చట్టపరిధిలోకి తీసుకువచ్చి సమ్మెను నిషేదించడం అప్రజాస్వామికమన్నారు. సమస్యలు పరిష్కరించకుండా సమ్మె నిషేదిస్తూ, సమ్మె కాలానికి జీతాల్లో కోత విధించడం దుర్మార్గమని తెలిపారు. న్యాయబద్ధమైన సమ్మెను నిరంకుశ చర్యల ద్వారా విచ్ఛిన్నం చేయాలనుకోవడం అవివేకమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వ అడుగుజాడల్లో ఉద్యమాన్ని అణిచివేయాలని చేస్తున్నదని, ఇదే వైఖరి కొనసాగితే జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. అంగన్వాడీలపై నిర్బంధించిన ఏ ప్రభుత్వం నిలబడలేదనీ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఈ నిరంకుశ చర్యను కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు, పార్టీలు, ప్రజాతంత్ర వాదులు ఖండించాలని, అంగన్వాడీలకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. **పుల్లంపేట :** నిరంకుశ, నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.జయరామయ్య పేర్కొన్నారు.



బి.కొత్తకోట : పచ్చిగడ్డి తింటూ నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు



రాయచోటి : రిలే నిరాహార దీక్షల్లో అంగన్వాడీలు

మెరుగైన వైద్య సేవలందించాలి

- శాసన మండలి డిప్యూటీ చైర్‌పర్సన్ జకియా ఖానం
- వంద పడకల ఆస్పత్రి ప్రారంభం

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే సిఎం జగన్ ఆశయమని శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్ జకియఖానం, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, కలెక్టర్ గిరీష అన్నారు. శనివారం రూ.24.5 కోట్లతో నిర్మించిన వంద పడకల ఆస్పత్రిని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆస్పత్రి నాడు-నేడులో వంద పడకల అసుపత్రి నిర్మించడమే కాకుండా పట్టణంలో 4 హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయన్నారు. విడతల వారీగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం ఇంటింటి సర్వే చేసి ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా వైద్య సేవలు మందులు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీతో రూ.25 లక్షల వరకు వైద్యం అందించడం దేశంలోనే రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పథకాన్ని అమలు చేయడం ఓ చరిత్ర అని కొనియాడారు. ప్రజల ఆరోగ్యం పట్ల జగన్‌కు ఉన్న చిత్తశుద్ధి ఏ పార్టీతో అర్థమవుతుందన్నారు. వంద పడకల ఆస్పత్రి కోసం గతంలో ఎంతో మంది ఉద్యమాలు చేశారన్నారు. ముఖ్యమంత్రి అడక్కుండానే మంజూరు చేశారన్నారు. అత్యాధునిక, సాంకేతిక వైద్య పరికరాలు అందు బాటులోకి వస్తాయన్నారు. స్కానింగ్‌ల కోసం నీరుపేదలు రూ.వేలు బయట ఖర్చుచేయకుండా ఉచితంగా ఇక్కడే అందుబాటులోకి తెస్తామని చెప్పారు. ఆసుపత్రిలో మూడు అత్యాదునిక ఆపరేషన్ థియేటర్లు, 10 ఐసియూ బెడ్లు, అనస్తియా వర్క్ స్టేషన్లు, విశాలమైన ఔట్ పేషెంట్ గదులు, ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇఎన్‌టి విభాగాలు కూడా అందుబాటులోకి వచ్చాయని డాక్టర్ల కొరత లేకుండా 26 మంది వైద్యాధికారులు, 80 మంది వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటారన్నారు. పేషెంట్లు ఇకనుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్యం పొందవచ్చునన్నారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నూతనంగా నిర్మించిన వివిధ వార్డులను పరిశీలించి అన్నమయ్య జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో మున్సిల్ చైర్మన్ ఫయాజ్‌బాష, మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకటేశ్వర్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డేవిడ్ సుకుమార్, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, వైసిపి మైనార్టీ జిల్లా అధ్యక్షులు బేపారి మహమ్మద్‌ఖాన్, కౌన్సిలర్లు ఈశ్వర్ ప్రసాద్, రియాజ్ అహమ్మద్, వైసిపి పట్టణ జనరల్ సెక్రటరీ రియాజుర్ రెహమాన్, ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ మహేశ్వరరాజు, కాంట్రాక్టర్ కార్తీక్ నాయుడు, వైద్యాధికారులు పాల్గొన్నారు.



ఆస్పత్రిని ప్రారంభిస్తున్న జకియాఖానం, శ్రీకాంత్‌రెడ్డి, గిరీష



సమావేశంలో మాట్లాడుతున్న జగన్‌మోహన్‌రాజు

బిసిల ఆత్మగౌరవం టిడిపితోనే : 'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి విధ్వంసకర పాలన నుంచి రాష్ట్రానికి ముక్తి లభించాలంటే అది కేవలం చంద్రబాబుతోనే సాధ్యమని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్‌రాజు అన్నారు. రాజంపేట పట్టణంలోని టిడిపి పార్లమెంటు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రూ.12 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని దివాలా తీయించారని ఆరోపించారు. రాష్ట్రంలో ఎక్కడ రోడ్లు బాగాలేవని, పోలవరం పూర్తి కాలేదని, రాజధాని అమరావతి దేవుడెరుగని అన్నారు. బటన్ నొక్కుతూ సంక్షేమ రాష్టం అని చెప్పుకొంటున్న జగన్ సంక్షేమం రూపంలో పేదలకు డబ్బులు పంచి అంతకు పది రెట్లు ప్రజల నుంచి వసూలు చేస్తున్నారని ఆరోపించారు. సంక్షేమం పేరుతో పెట్రోల్, డీజిల్, విద్యుత్తు, నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటేలా చేసి పేదలను దోచుకుంటున్నారని తెలిపారు. టిడిపి చేపట్టిన భవిష్యత్తుకు భరోసా కార్యక్రమం ద్వారా పూర్ టూ రిచ్ నినాదంతో ప్రతి ఒక్కరికి ఆర్థిక, సామాజిక భద్రత కల్పిస్తూ భరోసా పత్రాలు అందజేస్తున్నామని, ఈ కార్యక్రమం కోసం ఇంటింటికీ వెళ్ళినప్పుడు పెరిగిన నిత్యావసర ధరలు గురించి ప్రజలు ఏకరువు పెడుతున్నారన్నారు. నేను విన్నాను నేను ఉన్నాను అంటూ జగన్ మాయమాటలు చెప్పి బిసిలతోపాటు అన్ని వర్గాల ప్రజలను అనగదొక్కారని తెలిపారు. చంద్రబాబు నాయుడు జయహో బిసి కార్యక్రమం ద్వారా ప్రతి మండలం, నియోజకవర్గంలోనూ కార్యక్రమాలు నిర్వహించి వారికి భరోసా కల్పించేందుకు కార్యాచరణ రూపొందించారన్నారు. అప్పుల పాలైన రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు చంద్రబాబును రా..కదలిరా అంటూ ముక్త కంఠంతో ఆహ్వానిస్తున్నారని తెలిపారు. సమావేశంలో టిడిపి రూరల్ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య నాయుడు, మాజీ మండలాధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూసేకరణ వేగవంతం : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

వీరబల్లిలో 1800 మెగావాట్ల పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు భూసేకరణ వేగవంతం చేయాలని కలెక్టర్ గిరీష సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం రాయచోటి కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వీరబల్లి ఆఫ్-స్ట్రీమ్ క్లోజ్డ్ లూప్ పంప్డ్ స్టోరేజ్ 1800 మెగా వాట్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు అంశంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు వీరబల్లి మండలంలో 616.56 ఎకరాలు, రామాపురం మండలంలో 59.35 సెంట్లు అవసరం అవుతాయని ప్రతిపాదిత ప్రాజెక్టు అధికారులు గుర్తించడం జరిగిందన్నారు. ప్రాజెక్ట్ భూముల నిమిత్తం ఇప్పటికే ఫారం ఎ2, ఫారం-సిలలో అనుమతులు మంజూరు కావడం జరిగిందన్నారు. ప్రాజెక్ట్ నిమిత్తం సేకరిస్తున్న భూములలో ప్రభుత్వ, డికెటి, పట్టా ల్యాండ్‌లలో నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని తాసిల్దార్లు, ఆర్డీవోలను ఆదేశించారు. ప్రాజెక్టుకు సంబంధించిన అంచనా ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నవని, సేకరిస్తున్న భూములకు చట్టపరిధిలో న్యాయమైన ధరను చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో రాజంపేట, రాయచోటి ఆర్‌డిఒలు రామకృష్ణారెడ్డి, రంగస్వామి, ఆర్డబ్ల్యూఎస్ అధికారి ప్రసన్న కుమార్, ఆర్‌అండ్‌బి డిఇ సహదేవరెడ్డి, ఉద్యాన శాఖ అధికారి రవిచంద్రబాబు, ఫారెస్ట్ అధికారులు, సంబంధిత తహశీల్దారులు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-రాయచోటి

డాక్టర్ అబ్దుల్ కలాం యువ కెరటం ట్రస్ట్ అధ్వర్యంలో గర్ల్స్ హై స్కూల్‌లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించామని యూత్ ఐకాన్ వినయ్ కుమార్ తెలిపారు. శనివారం పట్టణంలోని పలు పాఠశాలు, కళాశాలల విద్యార్థులకు ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డిఇఒ శ్రీరామ్ పురుషోత్తం, డిఎస్‌పి మహబూబ్ బాషా, మాజీ ఎంపిపి పోలు వెంకట సుబ్బారెడ్డి, మానవతా చైర్మన్ శివగంగిరెడ్డి వారి సతీమణి లత పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే విద్యార్థులకు సాంస్కృతి సంప్రదాయాల గురించి తెలియజేసేందుకు అలానే భారతీయ సంప్రదాయాలని గౌరవిస్తూ ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నందుకు వినయ్‌కుమార్‌ని అభినందించారు. అనంతరం జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

నేడు జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

ప్రజాశక్తి-రాయచోటి

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా జిల్లా స్థాయి చెకుముకి పరీక్ష ఆదివారం ఉదయం 9 గంటలకు రాయచోటి పట్టణంలోని డైట్‌లో నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 30 మండలాల నుంచి 60 టీములు పాల్గొంటాయని తెలిపారు. మొత్తం విద్యార్థులు 180 మంది ఈ పరీక్షకు హాజరవుతున్నారని పేర్కొన్నారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన వారు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన దృక్పథాన్ని పెంపొందించడానికి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు

ప్రజాశక్తి-పీలేరు

పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే వారిలో విద్యాభివృద్ధి సాధ్యమని డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. శనివారం తలుపుల పిహెచ్‌సి పరిధిలోని మొరవవడ్డిపల్లి అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు డాక్టర్ ఆరోగ్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు తరచూ వ్యాధుల బారిన పడడానికి గల కారణాలు తెలుసుకునే నైపుణ్యం తల్లిదండ్రులకు, అంగన్వాడీ కార్యకర్తలకు ఉండాలని, అంగన్వాడీ సంరక్షణలో పిల్లల శారీరక మానసిక, ఎదుగుదల ఉండాలని, దంత రక్షణలో భాగంగా పంటి శుభ్రత, శారీరక శుభ్రత, క్రమశిక్షణ, మంచి పలకరింపు వంటి అలవాట్లతో చిన్నారులు విద్య అలవర్చుకుంటారన్నారు. అనంతరం పిల్లలకు చెవి, ముక్కు, గొంతు మొదలగు ఆరోగ్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఇ కొండయ్య, ఎఎన్‌ఎం రేణుక, సిహెచ్‌ఒ రాజేశ్వరి, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేస్తాం'

ప్రజాశక్తి-రాయచోటి

గ్రూప్స్ పరీక్షలకు సిద్ధం అవుతున్న పేద, బడుగు, బలహీన వర్గాలతో పాటు ప్రతి ఒక్క విద్యార్థి, నిరుద్యోగ యువతీ యువకులకు ఉపయోగపడేలా సామాజిక మాధ్యమాల ద్వారా ఉచిత మెంటల్ ఎబిలిటీ స్టడీ మెటీరియల్ ఉచితంగా అందచేస్తాని టిడిపి రాజంపేట పార్లమెటరీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. శనివారం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేటి నుండి పరీక్షలు పూర్తి అయ్యే వరకు ప్రతిరోజు యాభై సమాధానాలతో కూడిన ప్రశ్నలతో ప్రశ్నాపత్రం ప్రచురితం చేస్తామన్నారు. అపార అనుభవం కలిగిన నిష్ణాతులైన వారిచె మెటీరియల్ తయారు చేయడం జరుగుతుందన్నారు. మెటీరియల్ కొనలేని పేద విద్యార్థులకు ఉపయోగపడుతుందని నావంతు ఓ ప్రయత్నం చేస్తున్ననన్నారు. రాబోవు రోజుల్లో నిరుద్యోగ యువతీ యువకులతో పాటు ప్రతి ఒక్క విద్యార్థికి ఉపయోగపడేలా ఇలాంటి ఒక క్రొత్త కార్యక్రమాన్ని చెప్పట్టి విద్యార్థులకు ఎల్లవేళలా అండగా నిలుస్తాని తెలిపారు. కార్యక్రమంలో సమావేశంలో టిడిపి నాయకులు రమణ పాల్గొన్నారు.



మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన తెలుపుతున్న కార్మికులు

మున్సిపల్ కార్యాలయం ముట్టడి ఉద్రిక్తం

కార్మికులను బలవంతంగా బయటకు నెట్టిన పోలీసులు

సిఐటియు నాయకులు అరెస్టు, విడుదల

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా 11వ రోజు శనివారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు పురపాలక కార్యాలయాన్ని ముట్టడించారు. కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద కూర్చుని తమకు న్యాయం చేయాలని బిగ్గరగా నినాదాలు చేశారు. పట్టణ ఎస్ఐ లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి పోలీసులు, స్పెషల్ ఫోర్స్‌తో మున్సిపల్ కార్మికులను బలవంతంగా బయటకు తరలించేందుకు ప్రయత్నించగా పోలీసులకు కార్మికులకు మధ్య కొంతసేపు తోపులాట చోటు చేసుకుంది. అనంతరం పోలీసు బలగాలు కార్మికులను బలవంతంగా బయటకు లాక్కొని వెళ్లారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్‌ను వాహనంలో పోలీస్ స్టేషన్‌కు తరలించేందుకు ప్రయత్నించగా కార్మికులు అడ్డుకొని వాహనానికి అడ్డంగా నిలబడ్డారు. కార్మికులను ముందుకు రానివ్వకుండా గేటుకు తాళాలు వేసి పోలీసులు రవికుమార్‌ను తమ వాహనంలో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్మికులంతా ఏకమై నినాదాలు చేసుకుంటూ పౌరపాలక కార్యాలయం నుంచి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లడంతో రవికుమార్‌ను వెంటనే విడుదల చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ కనీస వేతనం అమలు చేయాలని తమ న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం నెరవేర్చకుండా న్యాయబద్ధంగా నిరసన తెలుపుతున్న కార్మికులపై పోలీసులతో ఉద్యమాన్ని ఆపాలని చూడడం సరికాదని పేర్కొన్నారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు సమ్మె ఆగదని తెలియజేశారు. కార్యక్రమంలో మున్సి పల్ వర్కర్స్ యూని యన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ ఓబయ్య, నాయకురాలు లక్ష్మీదేవి, కార్మికులు రమణ, ప్రసాద్, రెడ్డయ్య, రమేష్ పాల్గొన్నారు.



కార్మికులను బయటకు లాగుతున్న పోలీసులు



క్రీడా సామగ్రిని అందిస్తున్న కుశాయిరెడ్డి

క్రీడా సామగ్రి వితరణ

ప్రజాశక్తి-వీరబల్లి

క్రీడలను ప్రోత్సహించి యువతకు చేయూత నివ్వాలని పారిశ్రామిక వేత్త సిరిగిరి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. సంక్రాంతి పురస్కరించుకుని జరుగుతున్న రామకృష్ణారెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌కు ఆడుతున్న సాఫ్ట్‌వేర్ జట్టుకు శనివారం రూ.50వేల విలువ చేసే క్రీడా సామగ్రి, క్రీడాస్థలును స్థానిక ఎస్‌డికెఆర్ డిగ్రీ కళాశాలలో మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ సిరిగిరి కుశాయిరెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు తప్పనిసరి అన్నారు. విఆర్‌డిఎస్ సురేంద్రరెడ్డి మాట్లాడుతూ యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి పదుగురి మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. యువ క్రీడా కారులను ప్రోత్సహిస్తున్న శ్రీనివాసులురెడ్డి కృషి అభినంద నీయ మన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు, సోమవరం గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు అధునాతన వ్యవసాయంపై రైతులకు శిక్షణ

- కొండా నరేంద్ర వెల్లడి

ప్రజాశక్తి-బి.కొత్తకోట



అధునాతన వ్యవసాయంపై ఆదివారం పిటిఎం మండలంలోని మదమూరు కొండా ఫామ్‌లో రైతులకు శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కొండా నరేంద్రపేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో వ్యవసాయంలో అవార్డులు పొందిన వారు, ప్రముఖ వ్యవసాయ అధికారులు, అనుభవజ్ఞులైన రైతులు చేత నూతన పద్ధతులలో వ్యవసాయం చేసే మార్గాలు, హార్టికల్చర్, సెరికల్చర్‌లో అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు.నూతన పద్ధతులలో గొర్రెలు, మేకల పెంపకం, ప్రభుత్వ కల్పిస్తున్న సబ్సిడీలను వివరించనున్నట్లు తెలిపారు. సహజ,సేంద్రియ వ్యవసాయంపై కూడా రైతులకు పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తామని చెప్పారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంత రైతులు, ప్రజలు హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ శిబిరానికి వచ్చే రైతులకు భోజనవసతి ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

చంద్రబాబును కలిసిన 'కస్తూరి'

ప్రజాశక్తి-రైల్వేకోడూరు



చంద్రబాబుతో కస్తూరి విశ్వనాథనాయుడు

టిడిపి అధ్యక్షులు చంద్రబాబును శనివారం కనిగిరిలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు రైల్వేకోడూరు టిడిపి ఇన్‌ఛార్జి కస్తూరి విశ్వనాథ నాయుడు పేర్కొన్నారు. నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు, ఎమ్మెల్యే అభ్యర్థి గురించి, పార్టీలో చేరేవారేవరో నాయకుల గురించి తదితర అంశాలపై దాదాపు ఇరవై నిమిషాల పాటు చర్చించినట్లు తెలిపారు. రాబోయే ఎన్నికలలో నియోజక వర్గంలో టిడిపి అభ్యర్థి విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని చంద్రబాబు ఆదేశించారని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

మేనేజ్‌మెంట్ కోర్సులతో కొలువులు

ప్రజాశక్తి-మదనపల్లి

మదనపల్లె సమీపంలో గల మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజమెంట్ స్టడీస్ వారు కెరీర్ ఆపార్చునిటీస్ ఇన్ మేనేజ్మెంట్ అనే అంశం పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్‌గా బెంగళూరు లోని హెచ్ఎస్‌బిసి బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ కె.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు ఎంబిఎ విద్యార్థులకు వారి స్పెషలైజేషన్‌లు ఎంతో ముఖ్యమని, వాటిలో హెచ్ఆర్, మార్కెటింగ్, డేటా అనలిటిక్స్, ఫైనాన్స్ లపై ఉద్యోగ అవకాశాలు మెరుగు పడతాయని అన్నారు. ప్రస్తుతం మేనేజ్‌మెంట్ కోర్సుల విద్యార్థులకు జాబ్ మార్కెట్‌లో సరికొత్త కొలువులు ఉన్నాయని, హెచ్ఆర్, ఫైనాన్స్, మార్కెటింగ్ వంటి సంప్రదాయ విభాగాలతోపాటు కన్సల్టింగ్, డేటా అనలిస్ట్, డేటా మేనేజర్స్, స్ట్రాటజీ మేనేజర్స్ వంటి ఉద్యోగాలు లభిస్తున్నాయని తెలిపారు. ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మేనేజ్‌మెంట్ విభాగంలోనూ కొత్త ఉద్యోగాలు అందు బాటులోకి వస్తున్నాయని, విద్యార్థులు వాటి పై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రభుత్వ రంగంలో, బ్యాంకులతోపాటు కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలకు సంబంధించిన విభాగాల్లోనూ ఆఫీసర్స్, మేనేజర్స్ వంటి కొలువుల్లో చేరే అవకాశముందని అన్నారు. కార్యక్రమంలో షేక్షావలి, స్పెషలిస్ట్ ఐబి ఆపరేషన్స్ నూర్‌బాషా, షైక్ ఆపరేషన్స్ మేనేజర్, బిఎన్‌పి పరిబాస్, డాక్టర్ గీతా దేవి, కో-ఆర్డినేటర్ వెంకటరావులు పాల్గొన్నారు.

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-పీలేరు

ఉచిత వైద్య సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పీలేరు మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి తెలిపారు. శనివారం పీలేరు - కడప రోడ్డులోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో లయన్స్ క్లబ్ పీలేరు ప్లాటినమ్ ఆధ్వర్యంలో బెంగళూరు వైదేహి ఆసుపత్రి వైద్య బృందం ఉచిత నరాలు, గుండె సంబంధిత ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైదేహి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో డాక్టర్ల బృందం శిబిరంలో పాల్గొన్న 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్, విశ్రాంత ఎఎస్‌పి సూర్యనారాయణ రెడ్డి, జిల్లా పంచాయతీరాజ్ అభివృద్ధి సలహా మండలి సభ్యులు డాక్టర్ షేక్ హబీబ్ బాష, లయన్స్ క్లబ్ పీలేరు ప్లాటినమ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం. శ్రీహరి రెడ్డి, ఏకాంత రెడ్డి, సభ్యులు కభం సంజీవరెడ్డి, వేణుగోపాల్ తదితదిరులు పాల్గొన్నారు. **తంబళ్లపల్లె :** గ్రామీణ నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డాక్టర్లు విక్రాంత్ రెడ్డి, అమర ,సింహరాజులు తెలిపారు. స్థానిక సిహెచ్‌సిలో ఆయుష్మాన్ భవ వైద్య మేళా నిర్వహించారు. రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



పీలేరు : రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

అర్హులందరికీ పారదర్శకంగా పింఛన్లు

- కలెక్టర్ గిరీష, శాసన మండలి డిప్యూటీ చైర్‌పర్సన్ జకియాఖానం, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి



లబ్ధిదారులకు మెగా చెక్కును అందిస్తున్న కలెక్టర్, మండలి ఛైర్‌పర్సన్, ఎమ్మెల్యే

ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో అర్హులందరికీ నెలకు మూడువేల రూపాయలు పింఛన్‌ను అందిస్తున్నామని కలెక్టర్ గిరీష,శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ జకియా ఖానం, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం రాయచోటి మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో వైయస్సార్ పెన్షన్ కానుక కింద పెంచిన పింఛన్లను, కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలు పేదల ముంగిటకు తీసుకెళుతున్నామన్నారు. ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, పాదయాత్రలో ప్రజల కష్టాలను చూసి, మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి మాటను వందశాతం అమలు చేసిన ప్రజల మన్ననలు పొందారన్నారు. చెప్పిన మాట ప్రకారం మూడు వేలకు పెంచిన పెన్షన్‌ను అందిస్తున్నారని అన్నారు. అనంతరం శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ జకీయా ఖానం మాట్లాడుతూ కుల, మత ప్రాంత, భేదాలు లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్న ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో మృతిచెందిన ఇద్దరు పారిశుధ్య కార్మికులు శివశంకర్, బి.సుశీల వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయలు చొప్పున కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులు అందించారు. వైఎస్ఆర్ పెన్షన్ కానుక కింద పట్టణ పరిధిలోని 196 మంది లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేశారు. కార్యక్రమంలలో మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్‌బాషా, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు. **చిట్వేలి:** పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా సిఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి రెండు వేల రూపాయల సామాజిక పింఛన్‌ను మూడువేలకు పెంచి మాటనిలుపుకున్నారని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక జడ్‌పి హైస్కూల్ ఆవరణలో జరిగిన పెన్షన్ల పెంపు, నూతనంగా మంజూరైన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. సచివాలయాలు ద్వారా అర్హులకు పింఛన్లను పారదర్శకంగా మంజూరు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎల్‌వి. మోహన్‌రెడ్డి, ఎంపిపి చంద్ర, ఎంపిడిఒ శివరాంరెడ్డి, తహశీల్దార్ శిరీష, వైస్ ఎంపిపి సుబ్రహ్మణ్యం రెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటరమణ, డైరెక్టర్ లింగం లక్ష్మీకర్, సర్పంచ్ లక్ష్మి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, శివారెడ్డి, కనకరాజు, నాగేశ్వర, పోతయ్య, సుబ్బరాయుడు పాల్గొన్నారు. **నిమ్మనపల్లి** : రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగాలంటే మళ్ళీ జగనే ముఖ్య మంత్రిగా రావాలని ఎమ్మెల్యే నవాజ్‌బాషా పేర్కొన్నారు. శనివారం నిమ్మనపల్లి సచివాలయం వద్ద నిర్వహించిన వైఎస్ఆర్ పెన్షన్ పెంపు కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు.అవ్వ, తాతలకు, వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, డప్పు కళాకారులకు ఇలా అనేక విభాగాల వారికి పింఛన్లను అందిస్తున్న ఏకైక రాష్ట్రం మన రాష్ట్రమేనని అన్నారు. పింఛనుదారులకు ఇచ్చిన హామీ మేరకు రెండు వేల నుంచి మూడు వేల వరకు అందిస్తుండటం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శేషగిరిరావు, తహశీల్దార్ మంజుల, ఎంపిపి నరసింహులు, వైసిపి మండల అధ్యక్షులు సదాశివరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రెడ్డి శేఖర్‌రెడ్డి, నాయకులు ఆర్ఐ రమణారెడ్డి, డాక్టర్ రమేష్‌బాబు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో జడ్జి ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-పుల్లంపేట



గుడ్లు పరిశీలిస్తున్న జడ్జి కె.లత

మండల పరిధిలోని ఆదర్శ పాఠశాల, కస్తూరిబాగాంధీ కళాశాల, బాలికల వసతిగృహం, ఇంటిగ్రేటెడ్ బాలుర వసతి గృహం, కొత్తపేట పాఠశాలను, బిపి శేషయ్య సంస్కృత పాఠశాలను శనివారం మండల లీగల్ సర్వీస్ కమిటీ ఛైర్మన్, జడ్జి కె.లత ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న సదుపాయాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంటశాల, భోజనశాలలను తనిఖీ చేశారు. ప్రతి పాఠశాల ల్లోనూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ప్రిన్సిపల్‌కు సూచించారు. బిపి శేషయ్య సంస్కృత పాఠశాల యాజమాన్యం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిసరాలు శుభ్రంగా లేవని, మెనూ ప్రకారం పిల్లలకి భోజనం ఏర్పాటు చేయడం లేదని అసహనం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చు కోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో విద్యార్థు లకు పిల్లల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కనీసం పాఠశాలలో కనీస వసతులు కూడా పట్టించుకోవడంలేదని అన్నారు. ప్రభుత్వ బాలికల వసతి గృహంలో వేడి నీటి సమస్య ఉందని జడ్జి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే వేడి నీళ్ల సమస్య పరిష్కరించాలని సూచించారు. పుల్లంపేట వసతిగృహంలో విద్యార్థులకు దుప్పట్లు సరిగా లేవని జడ్జి దృష్టికి రాగా వెంటనే దుప్పట్లు విద్యార్థులకు అందజేయాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ రఘురాం, కస్తూరిబా గాంధీ ప్రిన్సిపల్ రూత్‌మేరీ, కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



ఇవిఎంలపై అవగాహనను పరిశీలిస్తున్న జనసేన నాయకులు

ఇవిఎంలపై అవగాహన

ప్రజాశక్తి-మదనపల్లి

మండల పరిధిలోని పప్పిరెడ్డిపల్లిలో 15, 16వ పోలింగ్ బూత్‌లలో ఎన్నికల అధికారుల సమక్షంలో ఇవిఎంలపై అవగాహన కార్యక్రమాన్ని జనసేన పార్టీ గంగారపు రాందాస్‌చౌదరి, జనసేన నాయకులు కార్యకర్తలతో కలసి పరిశీలించారు. ఎన్నికల అధికారులు రాజకీయ పార్టీ నాయకులకు, ప్రజలకు ఇవిఎంలో ఓటు ఎలా వినియోగించుకోవాలో క్లుప్తంగా వివరించారు. ప్రజలు అందరూ కూడా ఓటు హక్కు వినియోగించుకోవాలని జనసేన పార్టీ తరుపున పిలుపునిచ్చారు. కార్యక్రమం లో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, రాష్ట్ర చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర, పట్టణ అధ్యక్షులు నాయని జగదీష్, రూరల్ అధ్యక్షులు గ్రానైట్ బాబు, తోట కళ్యాణ్, రూరల్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర, పట్టణ ఉపాధ్యక్షులు కుమార్, పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట : డిఎస్‌పి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి



ఎస్ఐకు సూచనలు ఇస్తున్న డిఎస్‌పి కేశప్ప

మండలంలో అసాంఘిక కార్య కలాపాలు అడ్డుకట్ట వేయాలని మదనపల్లి డిఎస్‌పి కేశప్ప ఎస్ఐ లోకేష్‌రెడ్డిని ఆదేశించారు. శని వారం తంబళ్లపల్లె పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. నేరాలపై ఆరా తీశారు. మండలంలో నాటు సారా తయారీ, అమ్మకాలు, జూదం వంటి కార్యకలాపాలను పూర్తిగా నియంత్రించాలన్నారు. మహిళా పోలీసుల సహకారంతో గ్రామాలలో జరిగే అసాంఘిక కార్యకలాపాలు పై సమాచారం అందుకొని వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.



ఖాతాదారులకు అవగాహన కల్పిస్తున్న జిఎం సంజీవప్ప కుమార్

ఎపిజిబి ప్రగతికుబేర్‌పై ప్రచారం

ప్రజాశక్తి-నందలూరు

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రగతి కుబేర్ (444 రోజులు) కార్యక్ర మంపై శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. జనరల్ మేనేజర్ సంజీవప్ప కుమార్ బేగర్, సీనియర్ మేనేజర్ భాస్కర్‌రెడ్డి, బ్రాంచ్ మేనేజర్ అరుణ్ ఖాతాదారులను కలుసుకొని ప్రత్యేక డిపాజిట్ పథకం గురించి వివరించారు. ఈ సందర్భంగా నందలూరు, నాగిరెడ్డిపల్లి, టంగుటూరు, లేబాక, పొత్తపి, నీలిపల్లి, పాటూరు తదితర మారుమూల గ్రామాలకు వెళ్లి బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులను కలుసుకొని అవగాహన కల్పిస్తూ చైతన్య పరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల డిపాజిట్లకు వడ్డీ రేట్లు, సూపర్ సీనియర్ సిటిజన్స్ వడ్డీ రేట్లు లాభదాయకంగా ఉన్నాయని పేర్కొన్నారు.గ్రామీణ ప్రజలకు బ్యాంకు అందజేస్తున్న డిజిటల్ ఉత్పత్తులు మరియు సేవలు, మహిళలకు లోన్లు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



సైన్స్ ఫెయిర్ పోటీలను పరిశీలిస్తున్న భూమన శివశంకర్‌రెడ్డి

ఇష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు

ప్రజాశక్తి-నందలూరు

ప్రతి విద్యార్థి ఇష్టపడి కష్టపడి చదివితేనే తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలమని తిరుపతి ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి సోదరుడు భూమన శివశంకర్ రెడ్డి అన్నారు. స్వర్ణాంధ్ర మదర్ ల్యాండ్ విక్టరీ స్కౌట్ గ్రూప్ సంస్థ అధ్యక్షుడు వేపగుంట శ్యామ్‌రాజ్ ఆధ్వర్యంలో 25వ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక రైల్వే ఇన్స్టిట్యూట్‌లో సీనియర్స్, జూనియర్స్ విద్యార్థులకు సైన్స్‌ఫెయిర్, డ్రాయింగ్ పోటీలను ముఖ్యఅతిథిగా విచ్చేసిన భూమన శివశంకర్‌రెడ్డి ప్రారంభించారు. ముందుగా మదర్‌థెరిసా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాలలో ప్రావీణ్యత సాధించినప్పుడే తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకొని ఉన్నత శిఖరాలు అందుకోవచ్చని అన్నారు. న్యాయ నిర్ణీతలుగా కంభం జితేంద్రకుమార్, రౌఫ్‌బాషా, రాజేష్‌లు వ్యవహరించారు.

'నాగార్జున యూనివర్శిటీ విసిని తొలగించాలి'


ప్రజాశక్తి-రాయచోటి

జనవరి 6న ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో తలపెట్టిన మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభకు అనుమతి ఇవ్వకపోవడం అంటే రాజ్యాంగ హక్కుల్ని ప్రజాస్వామిక స్ఫూర్తిని కాలరాయడమేనని యంఎస్‌పి నాయకులు ఎస్.నరేంద్రబాబు మాదిగ హెచ్చరించారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరగాల్సిన ఎంఎస్‌ఎఫ్ జాతీయ మహాసభకు అనుమతి ఇవ్వకపోవడానికి నిరసిస్తూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రధాన ద్వారం నుంచి కలెక్టరేట్ భవన్ ముందు వరకు నిరసన ప్రదర్శన చేపట్టి మహాధర్నాను నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు వై. రవీంద్ర మాదిగ అధ్యక్షత వహించగా ఎస్.నరేంద్ర బాబు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా మాదిగ విద్యార్థులకు సంబంధించిన హక్కుల కోసం ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో సమావేశం పెట్టడానికి అనుమతి ఇవ్వాలని విసి రాజశేఖం ను కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ విద్యాశాఖ మంత్రిని, ప్రభుత్వ ప్రధాన సలహాదారులను కలిసి విజ్ఞప్తులు చేసిన అనుమతి ఇవ్వకుండా నిరంకుశంగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాలరాస్తున్న విసిని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు వై. రవీంద్ర , యం ఎస్‌పి జిల్లా నాయకులువెంకటేష్, చిన్నా, శివయ్య,రాజా, మంద రవి, చౌడప్ప, కొండప్ప, అయ్యప్ప, జిల్లా నాయకులు రాజేష్, వంగళ్ల శీను, మల్లెల రవి, రెడ్డిశేఖర్, ప్రేమ్ పాల్గొన్నారు.

వైసిపి పాలనతో విసిగిపోయిన ప్రజలు :'గాజుల'

ప్రజాశక్తి-రాయచోటి

నాలుగేళ్ల వైసిపి పరిపాలనలో రాష్ట్ర ప్రజలు విసిగి పోయారని గాజుల ఖాదర్‌బాషా పేర్కొన్నారు.శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాడు ఎన్‌టిఆర్ తెలుగుదేశం పార్టీ పిలుస్తుంది రా కదలిరా అనే పిలుపుతో ప్రభంజనం సృష్టించారని ఇప్పుడు టిడిపి, జనసేన కలిసి రా కదలిరా అనే కార్యక్రమంతో ప్రజల ముందుకు వచ్చిందని అన్నారు. రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలు పూర్తిగా దగాపడ్డారు.ఒకపక్క ప్రయివేట్, ప్రభుత్వ భూములు తేడా లేకుండా కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. అక్క, చెల్లెమ్మలకు ఈ ప్రభుత్వంలో మాన ప్రాణాలకు భద్రత లేకుండా పోయిందన్నారు. ఈనెల 29 వరకు 22 పార్లమెంటు స్థానాల్లో చంద్రబాబు బహిరంగ సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సిబిలకు జరిగిన అన్యాయంపై చైతన్యం కలిగించేందుకు జయహో బిసి కార్యక్రమంతో ప్రజల ముందుకు వచ్చారని అన్నారు. మరొకపక్క 900 మంది మైనారిటీలపై అక్రమ కేసులు బనాయించారని, వక్ఫ్ ఆస్తులను కబ్జా చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో సంబేపల్లి మండల అధ్యక్షుడు రెడ్డి యాదవ్, టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ఫరూక్, మైనార్టీ సెల్ అధ్యక్షులు అంటావుల్లా, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గన్ మెన్ రాజు, వెంకటరమణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ద్వారకనాథరెడ్డి

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : టిడిపి

ప్రజాశక్తి-రామాపురం

రాష్ట్రాభివృద్ధి టిడిపి అధ్యక్షులు చంద్రబాబుతోనే సాధ్యమని రాజంపేట టిడిపి పార్లమెంట్ అభ్యర్థి సుగవాసి బాల సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డిలు పేర్కొన్నారు. మండలంలోని చిట్లూరు పంచా యతీ కొండవాండ్లపల్లిలో శనివారం వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంలో అవినీతి, అక్రమాలు పెరిగిపోయాయని ఆరోపించారు. ఇసుక మాఫియా, మద్యం మాఫియా, భూకబ్జాలు పెరిగిపోయాయని అన్నారు. గత ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన సిఎం జగన్ ప్రజలను నిలువునా మోసం చేశారని అన్నారు. వైసిపిని ఓడించి టిడిపిని అధికారంలోకి తెచ్చుకునేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. అనంతరం పలు గ్రామాల్లోని కల్పనాయుని చెరువు వెంకటసుబ్బారెడ్డి, స్టోన్ క్రషర్ యజమాని హరినాథ పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గాలివీడు మండలం మాజీ ఎంపిపి ప్రభాకర్ నాయుడు, వెంకటాం రెడ్డి, సుభాన్, ఇర్ఫాన్, బాషాఖాన్, మహమ్మద్‌రఫీ, శ్రీనివాసులు, ప్రవీణ్‌కు మార్‌రెడ్డి, రామచంద్ర, రేఖం ఆంజనేయులు. రేఖంశివయ్య. ఖలీల్‌బాషా పాల్గొన్నారు.



శ్మశాన స్థలంలో నిరసన చేస్తున్న గ్రామస్తులు

శ్మశాన భూమి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-రామాపురం

శ్మశాన భూమిని కబ్జా చేసిన వారిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మండల పరిధిలోని గువ్వలచెరువు గ్రామస్తులు పేర్కొన్నారు. శనివారం హిందూ, ముస్లింలు కలిసి శ్మశానంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని గువ్వలచెరువు గ్రామం సర్వే నెంబర్ 97లో 0-61 సెంట్లుభూమి శ్మశానంలో (పట్టాభూమి) ఉంద న్నారు. ఈ భూమిని గ్రామ వైసిపి సర్పంచ్ భర్త శివయ్య ఆయన అన్నదమ్ములు పేరుమీద రిజిస్టర్ చేసుకుని భూకబ్జాకు పద్దారని పేర్కొన్నారు. ఈ స్మశాన భూమిని గువ్వలచెరువు గ్రామం రెడ్డివారిపల్లి చెందిన మదారాసు పట్టాభి రామయ్య వారి వద్ద నుంచి 1943, మే 13న గ్రామంలోని ముస్లిములు మకాన్ నన్నే మియా, అబ్దుల్ రెహ్మాన్, ఫతే, అహ్మద్ కొన్నారని తెలిపారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు గ్రామంలో ముస్లింలు మరణిస్తే దహన సంస్కార రాలకు వాడుకుంటున్నారని తెలిపారు. ఈ స్థలం చుట్టూ ప్రహరీ నిర్మించారని అన్నారు. ఈ స్థలాన్ని ఇటీవల్ల 14/12/2023లో డాక్యుమెంట్ నెంబర్ 4572/23లో ఆ గ్రామ సర్పంచ్ భర్త శివయ్య ఆయన సోదరులు మాదరసు సహదేవయ్య, మురళీకృష్ణ, విజయ రాఘవులు, మల్లికార్జున, బండారు సుభా షిని పేర్లు పైన ఆ స్థలాన్ని రిజిస్టర్ చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. శ్మశానాన్ని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముబారక్, కో-ఆప్షన్ జిలానిబాషా, మాజీ ఫైరోజ్, అజాం బాషా. జమృత్, శంషీర్, గంటా మహబూబ్‌బాషా. జాఫర్‌ఖాన్, శ్రీనివాసులు, ఆర్‌ఎంపి రమణ, నియంతుల్లా, సాబ్జాన్, ఖదీర్, గౌస్, హిందూ ముస్లింలు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

ఏడుగురు పేకాట రాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-బి.కొత్తకోట



పేకాట రాయుళ్ల అరెస్టును చూపుతున్న పోలీసులు

పట్టణంలోని ద్వారకనాథ థియేటర్ సమీపంలో శనివారం గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్‌హెచ్ఒ ప్రశాంత్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండ లంలో పేకాట ఆడుతున్నట్లు ముందస్తు సమాచారం రావడంతో తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించామని తెలిపారు. ద్వారకనాథ్ థియేటర్ వద్ద పేకాట ఆడుతున్న ఎడుగురు నిందితులను అరెస్టు చేసి వారి నుంచి రూ.34,500లు నగదు, 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేశామన్నారు. ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి ఉండాలని లేనిపక్షంలో కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

ఎర్రచందనాన్ని అక్రమంగా తరలి స్తున్న తమిళ నాడుకు చెందిన ఏలుమలైను అరెస్టు చేసి అతని వద్ద నుంచి ఎనిమిది ఎర్రచందనం దుంగ లను స్వాధీనం చేసుకున్నట్లు కోడూ రు రేంజ్ ఎఫ్ఆర్ఒ రఘునాథరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడూరు రేంజ్ అటవీ శాఖ పరిధిలో సిబ్బంది తనిఖీలు నిర్వహించామన్నారు. ఈ తనిఖీల్లో తమిళనాడుకు చెందిన ఏలుమలై అనే వ్యక్తిని అక్రమంగా ఎర్రచందనం దుంగలను తరలిస్తుండగా అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి ఎనిమిది ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి కోర్టులు హాజరు పరిచామని తెలిపారు. ఈ దాడుల్లో ఎఫ్ఎస్ఒ మహేష్ కుమార్, ఎఫ్‌బిఒ దేవేందర్ రెడ్డి, ఎబిఒ నాగేశ్వర్‌నాయక్ పాల్గొన్నట్లు తెలిపారు.**పీలేరు:** వాహనంతో సహా పది ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు పీలేరు అటవీ శాఖ సంచార దళ నిఘావిభాగం డిఎఫ్ఒ జెవి.సుబ్బారెడ్డి తెలిపారు. శనివారం తెల్లవారుజామున పీలేరు-చిత్తూరు మార్గంలోని రైల్వే గేటు సమీపంలో వాహనాల తనిఖీ నిర్వహించామని తెలిపారు. పీలేరు వైపు నుంచి వచ్చిన ఓ కారు తమ వాహనాన్ని అక్కడే విడిచి పరారయ్యారన్నారు. ఆగి ఉన్న కారును తనిఖీ చేయక అందులో 370 కేజీల బరువు గల పది ఎర్రచందనం దుంగలు గుర్తించామన్నారు. కారుతో సహా వీటి విలువ సుమారు రూ.16 లక్షలు ఉంటుందని చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి పారిపోయిన నిందితుల ఆచూకీ కోసం విచారణ చేపట్టినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో స్థానిక అటవీ శాఖ నిఘా విభాగం ఎఫ్ఆర్ఒ ఎన్.వెంకటరమణ, ఎఫ్‌బిఒకె ప్రతాప్, టి.ప్రభుతేజ, డి.చరణ్, పి.మల్లికార్జున, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



రైల్వేకోడూరు: నిందితుడిని అరెస్టును చూపుతున్న అటవీశాఖ అధికారులు